NARAYANA SPECIALITY HOSPITAL

# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 06 / సంచిక : 7 / ఫిబ్రవరి - 2019 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం

ఆరేళ్ళ మధనం ప్రతిబింబించిన ఫలితం

2018-19సం॥నికి

## నారాయణ విద్యాసంస్థను వరించిన
# గ్లోబల్ ఇండియా ఇన్‌స్పిరేషనల్ అవార్డు

**నారాయణ విద్యా సంస్థలకు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ కన్సల్టింగ్ రీసెర్చ్ కార్పోరేషన్ 2019 అవార్డు దక్కింది.**



గ్లోబల్ ఇండియా ఇన్‌స్పిరేషనల్ బ్రాండ్ 2018-19 అవార్డుకు నారాయణ విద్యా సంస్థ ఎంపికైంది. లండన్‌లో యుకె ఇండియా బిజినెస్ కౌన్సిల్ సీఈవో రిచర్డ్ హెరాల్డ్, ఇంగ్లాండ్ ప్రముఖ విద్యావేత్త మాల్కమ్ మార్షల్ చేతుల మీదుగా పునీత్, సింధూర గార్లు ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా॥ సింధూర నారాయణ గారు మాట్లాడుతూ తనను ఇండియన్ లీడర్లలో ఒకరిగా తీర్చిదిద్ది మీ ముందుకు నిలిపిన తన తల్లిదండ్రులకు ఆమె ధన్యవాదములు తెలిపారు. గత నలభైయేళ్లుగా భారతదేశంలో నారాయణ గ్రూప్ అందిస్తున్న విస్తృత సేవలకు ఇటువంటి అవార్డు రావడం స్ఫూర్తినిస్తాయన్నారు. అలాగే గత ఆరేళ్లుగా వ్యక్తిగతంగా సాధించిన విజయాలకు ప్రతిఫలంగా ఈ అవార్డులు లభించాయని భావిస్తున్నామన్నారు. భారతదేశంలో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల జీవితాల్లో విద్య ద్వారా ఆనందాన్ని నింపడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.




# అవయవ దానం.. నలుగురికి జీవం

*ఆమె రైతుకూలి, మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఆస్పత్రిపాలైంది. ఆమెకు బ్రెయిన్ డెడ్ అయిందని తేల్చిన వైద్యులు అవయవదానం విశిష్టతను కుటుంబసభ్యులకు వివరించారు. పుట్టెడు దు:ఖంలో ఉన్నా వారు గుండెల్ని దిటువు చేసుకున్నారు. ఆమె అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. రంగంలోకి దిగిన వైద్యులు హుటాహుటిన ఆమె అవయవాలను సేకరించారు. వాటిని మరో నలుగురికి అమర్చి వారికి జీవం పోశారు.*



నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట మండలం కొమరిక గ్రామానికి చెందిన కుడుముల శంకరమ్మ(65) వ్యవసాయ కూలీ, ఆమెకు భర్త శంకరయ్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. వీరంతా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్న నిరుపేదలు. కొద్ది రోజుల క్రితం శంకరమ్మకు విపరీతమైన తలనొప్పితో ఇంటి వద్దనే పడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆమెను చింతారెడ్డిపాళెంలోని నారాయణ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. వైద్యులు ఆమెను పరీక్షించి బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టిందని, ఆపరేషన్ చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల అనుమతితో వైద్యులు ఆమె తలకు ఆపరేషన్ చేశారు. ఎంతకీ ఆమె కోలుకోలేకపోయింది. తర్వాత అపస్మారకస్థితిలోకి వెళ్లిపోవడంతో వైద్యులు మళ్లీ పరీక్షించగా ఇక ఆమె బతకడం కష్టతరమని, బ్రెయిన్ డెడ్ అయ్యిందని నిర్ధారించి విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆమె అవయవదానం చేస్తే మరి కొంత మందికి జీవం పోసినట్లువుతుందని అవయవదానం గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించారు.

**శస్త్రచికిత్స విజయవంతం :** శంకరమ్మని నారాయణ హాస్పిటల్‌లోని ట్రాన్స్‌ప్లాంట్ విభాగానికి చేర్చారు. వైద్యులు ఆమె అవయవాలను వేరు చేసే శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. శంకరమ్మ శరీరం నుంచి రెండు కిడ్నీలు, కళ్లను సేకరించారు. ఇందులో ఒక కిడ్నీని నారాయణ హాస్పిటల్‌లోని ఓ రోగికి, మరో కిడ్నీని నెల్లూరు అపోలో హాస్పిటల్‌లోని మరో రోగికి అమర్చారు. రెండు కళ్లలోని కార్నియాలను నగరంలోని మోడరన్ ఐ హాస్పిటల్ వారు తీసుకెళ్లారు. అవయదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చినందుకు నారాయణ హాస్పిటల్ వైద్యులు, యాజమాన్యం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

2వ పేజీలో... గుండెకు అండగా .. గ్రహణశూల...
3వ పేజీలో... తెలుసుకుందాం... శస్త్ర విజయం
4వ పేజీలో... కొత్తబలగం వైద్యాచార్య
5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం పిల్లవానిలో ఆసక్తి తగ్గిందా..?
6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# అలసటెరుగని గుండెకు అండగా తోడుంటాం

- 'నారాయణ' ఉచిత గుండె హెల్త్ చెకప్ శిబిరం
- యాంజియోగ్రామ్ కూడా ఉచితమే (అవసరమైన వారికి)



క్షణం ఆలోచించే తీరికలేని జీవితం, వ్యాయామం లేని జీవనశైలి, ఆమోదయోగ్యం కాని ఆహారపు అలవాట్లు, ఇవన్నీ కలని ప్రాణాధారమైన "గుండె"ను ఒత్తిడికి గురిచేస్తుంటే ఇలాంటి నిర్లక్ష్యం వల్ల ఈ గుండెకు జరగరానిది జరిగితే తరువాత మన కుటుంబానికి ఆసరా ఎవరు ??? మీ ఆరోగ్య విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంతున్నారు ? మీ గుండె సమస్యలు గుర్తించడానికి, మిమ్ములను ఆరోగ్యవంతులుగా చేసేందుకు నారాయణ హాస్పిటల్, చింతారెడ్డిపాళెం, నెల్లూరు వారు గుండె వ్యాధుల ఉచిత చికిత్సా శిబిరంను సూపర్ స్పెషాలిటీ బ్లాక్ మొదటి అంతస్తులోని గుండె వ్యాధుల చికిత్సా విభాగంలో నిర్వహించారు

ఈ శిబిరంలో గుండె వ్యాధుల లక్షణాలైన పనిచేసేటప్పుడు శ్వాసతీసుకోవడం కష్టంగా ఉండడం, నడిచేటప్పుడు ఛాతిలో నొప్పి రావడం, చెమట అధికంగా రావడం, గుండెలో దడగా అనివించడం, భుజం నుండి చేతుల వరకూ నొప్పి వ్యాపించడం, బి.పి, షుగర్ ఉన్న వాళ్లకు, దవడలో నొప్పి, ఊపిరి ఆడని స్థితి, పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ కలిగి ఉండడం, గతంలో మీ కుటుంబంలో ఎవరికైనా గుండె వ్యాధులు ఉండి, గుండె వ్యాధి లక్షణాలతో బాధపడే వారు, గుండె సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలి అనుకునే వారు ఈ శిబిరంలో పాల్గొని తగిన సలహాలు, సూచనలు మరియు వైద్యం పొందారు. ఈ శిబిరం 01/02/2019 నుండి 28/02/2019 వరకు అందుబాటులో ఉన్నది.

ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ తోపాటు, HB%, RBS, Creatinine, Total Cholesterol, ECG, 2D-Echo, Viral Screening (యాంజియోగ్రామ్ అవసరమైన వారికి) వంటి పరీక్షలు ఉచితంగా అందించామని, అలాగే కార్డియాలజిస్ట్ సిఫార్సు చేసిన వారికి యాంజియోగ్రామ్ కూడా ఉచితమేనని, యాంజియోగ్రామ్ నిర్వహణ తుది నిర్ణయం కార్డియాలజిస్ట్లదేనని తెలిపారు.

ఇలాంటి విలువైన ప్రత్యేక వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉంచి, ఆధునిక వైద్యం అందించడమే నారాయణ హాస్పిటల్ ధ్యేయమని, ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్‌కార్డు మరియు ఇన్సూరెన్స్ కలిగిన వారికి క్యాష్‌లెస్ సదుపాయం కలదని హాస్పిటల్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ ప్రభాకర్ గారు తెలిపారు.

కార్డియాలజి విభాగంలోని డాక్టర్లు డా॥ లక్ష్మీశ్రీనివాస్, డా॥ కె.వి. శివకృష్ణ, డా॥ రెడ్డి బాషా గార్లు మాట్లాడుతూ గుండె జబ్బులు ఉన్నవారికి, గుండె జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అనుకునే వారికి ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని, 12 గంటల ముందు నుండి ఎలాంటి ఆహారం, పానీయాలు తీసుకోరాదని, ఉదయం ఖాళీ కడుపుతో 8 గంటలలోపు హాస్పిటల్‌కు రావాలని, ఉదయం 8 గంటల తరువాత వచ్చిన వారికి మరుసటి రోజు అపాయింట్‌మెంట్ ఇవ్వబడునని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మూర్ఛవ్యాధి దినోత్సవం సందర్భంగా 'నారాయణ' ఉచిత మూర్ఛవ్యాధి నిర్ధారణ శిబిరం



నారాయణ హాస్పిటల్, చింతారెడ్డిపాళెం, నెల్లూరు వారు మూర్ఛవ్యాధి నిర్ధారణ ఉచిత చికిత్సా శిబిరంను సూపర్ స్పెషాలిటీ బ్లాక్ మొదటి అంతస్తులోని న్యూరాలజి విభాగంలో నిర్వహించారు

ఈ శిబిరంలో కాలు, చేయి, శరీరంలో అనుకోని కదలికలు రావడం, అనుకోకుండా స్పృహ తప్పిపోవడం, జ్ఞాపకశక్తి సరిగా లేకపోవడం, శరీరంలో ఏ భాగంలోనైనా మొద్దుబారినట్లు, జివ్వుమని లాగుతున్నట్లు ఉండటం వంటి సమస్యలతో బాధపడే వారు ఈ శిబిరంలో పాల్గొని తగిన సలహాలు, సూచనలు మరియు వైద్యం పొందారు. ఈ శిబిరం 05/02/2019 నుండి 11/02/2019 వరకు మాత్రమే అందుబాటులో ఉన్నది.

ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ఈ శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత కన్సల్టేషన్ తోపాటు అవసరమైన పరీక్షలు ఉచితంగా చేశామని, ఎపిలెప్సి నిర్ధారణ అయిన వారికి యం.ఆర్.ఐ, సి.టి. స్కాన్, ఇఇజి పరీక్షలపై 50% ప్రత్యేక రాయితీ ఇచ్చావని, మందులు కూడా ఉచితంగా అందించామని తెలిపారు.

ఇలాంటి విలువైన ప్రత్యేక వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉంచి, ఆధునిక వైద్యం అందించడమే నారాయణ హాస్పిటల్ ధ్యేయమని, ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్‌కార్డు మరియు ఇన్సూరెన్స్ కలిగిన వారికి క్యాష్‌లెస్ సదుపాయం కలదని హాస్పిటల్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ ప్రభాకర్ గారు తెలిపారు.


నారాయణ హాస్పిటల్ న్యూరాలజి విభాగం ప్రొఫెసర్ & హెచ్‌వోడి డా॥ ఎన్.ఎస్. సంపత్ కుమార్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా॥ సంఘమిత్ర, డా॥ కెని రవీష్‌రాజీవ్ గార్లు మాట్లాడుతూ మూర్ఛవ్యాధి ఉన్నవారికి, మూర్ఛ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అనుకునేవారికి ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని, అంతర్జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు.

# గ్రహణశూల... గ్రహణమొర్రి... ఉపశమనమిలాగే

నవమాసాలు కష్టపడి ఎన్నో ఆశలతో మంచి ఆరోగ్యకరమైన బిడ్డ కోసం ఎదురు చూసిన తల్లికి, తండ్రికి మరియు కుటుంబ సభ్యులకు బిడ్డ ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నపుడు వారి మానసిక ఆవేదన చెప్పలేని విధంగా ఉంటుంది. అందులో ఒకటి గ్రహణమొర్రి మరియు గ్రహణశూల (cleft lip and cleft palate) ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం ప్రపంచంలో అన్ని దేశాలను పట్టి పీడిస్తున్న అంగవైకల్యం సమస్యల్లో గ్రహణమొర్రి, గ్రహణశూల కూడా ఒకటి. ఈ సమస్య వచ్చిన వారిలో పై పెదవి ముందు భాగంలో చీలిక వస్తే దానిని చీలిక పెదవి (cleft lip) అని, అదే అంగిలి లోపలి దాకా ఉంటే దానిని చీలిక అంగిలి (cleft palate) అని అంటారు.







ప్రపంచ వ్యాప్తంగా రోజుకి 15వేల మంది పిల్లలు జన్మిస్తున్నారని, భావిస్తే అందులో ప్రతి 600 మందిలో ఒకరు ఈ వ్యాధి బారిన పడుతున్నారని అంచనా. ప్రతి రెండు నిమిషాలకి ఒకరు ఈ వ్యాధితో జన్మిస్తున్నారని నిర్ధారించబడినది. మన దేశంలో ప్రతి ఏడాదికి 24 లక్షల 50 వేల మంది పిల్లలు జన్మిస్తే దాదాపుగా అందులో 10 నుంచి 15 శాతం వరకు అనగా 27 వేల నుండి 33 వేల మంది ఈ వ్యాధితో పుడుతున్నారని నిర్ధారించబడినది. పూర్వము ఈ వ్యాధికి గ్రహణం రోజున గర్భవతులు బయటకు వచ్చిన సందర్భం వలన పిల్లలకు ఈ వ్యాధి సంక్రమించేదని మరియు ఇతర మూఢనమ్మకములు ఎన్నో ప్రాచుర్యములో ఉండేవి.

**గ్రహణమొర్రి, గ్రహణశూల కి కారణాలు:** చీలిక పెదవి మరియు అంగిలి యొక్క అత్యంత సాధారణ కారణాలు: జన్యు మరియు పర్యావరణ మార్పులు, బాల్య వివాహం లేదా మేనరికపు వివాహం వలన జన్యుపరమైన మార్పులు ప్రధానంగా ఉంటాయి. తల్లి గర్భం ధరించిన తర్వాత ఫోలిక్ ఆమ్లం, ఇనుము మరియు అయోడిన్ లోపం, మానసిక ఒత్తిడి, గర్భధారణ సమయంలో ధూమపానం, పొగాకు వినియోగం, మద్యం వినియోగించడం వంటివి. పర్యావరణ కారకాలు ఉదాహరణకు హానికరమైన రసాయనాలు లేదా వాటికి సంబంధించిన ఆవిరి, పురుగులమందులు, గన్‌పౌడర్ పొగలు, అణు కిరణాలు, ఎక్స్‌రే కిరణాలు, గామా కిరణాలు లేదా పారిశ్రామిక కార్యాలయాల్లో వంటి ప్రమాదకరమైన పదార్థాలు వంటివి ప్రమాదకర ప్రభావాలను కలిగి ఉంటాయి. స్టెరాయిడ్స్, క్యాన్సర్, కీళ్లనొప్పులు, క్షయవ్యాధి, మొదలైన వాటికి సూచించిన కొన్ని మందులు. ఔషద మోతాదులలో పెరుగుదల, గర్భనిరోధక మాత్రలు. పిండం యొక్క అభివృద్ధి దశలో కొందరు వైరల్ ఇన్‌ఫెక్షన్స్ తట్టు వంటి అంటు వ్యాధులకు గురికావడము.

**చికిత్సా విధానం:** అప్పుడే పుట్టిన గ్రహణం శూల లేదా మొర్రి బిడ్డకు సమస్య తీవ్రతను బట్టి, ఆరోగ్య పరిస్థితులను బట్టి శస్త్రచికిత్స

*మిగత... 4వ పేజీలో*

తెలుసుకుందాం..!



# యానల్ ఫిషర్ (ఫైల్స్)
# బాదను భరిస్తున్నారా
## తీవ్రతను నివారంచడం కష్టంకాదు....



**డా॥ మహీధర్ రెడ్డి**
**జనరల్ సర్జన్**
**నారాయణ హాస్పిటల్**

**చెప్పుకోలేని బాధ.. పంచుకోలేని వ్యధ, వ్యక్తం చేయాలంటే సిగ్గు, బిడియం, మోహమాటం. చూపించుకోవాలంటే ఇబ్బంది. ఈ మాటలకు నిజమైన నిర్వచనం.... యానల్ ఫిషర్. మల విసర్జన ద్వారం వద్ద ఏర్పడే తిన్నటి పగులును యానల్ ఫిషర్ లేదా ఫిషర్ ఇన్ ఏనో అంటారు. ప్రతి 350 మందిలో ఒకరికి వచ్చే ఈ వ్యాధి సాధారణంగా స్త్రీ, పురుషులిరువురిలోనూ కనిపిస్తుంది. ప్రధానంగా 15 నుంచి 40 ఏళ్ల వారిలో ఎక్కువగా వస్తుంటుంది. విపరీతమైన నొప్పితో బాధిస్తూ తొలిదశలో చికిత్స తీసుకోకపోతే మరింత లోపలికి చీరుకుపోయి వేధిస్తూ ఉండే 'యానల్ ఫిషర్' వ్యాధిపై అవగాహన కోసం ఈ కథనం.**

### యానల్ ఫిషర్ అంటే...

మలద్వారం వద్ద చిన్న పగులులా కనిపించే ఇది తొలిదశలో మలద్వారం అంచునుంచి చిన్న చిరుగులా ఉంటుంది. అంటే తొలి దశలో ఇది కేవలం చర్మ పై పొరకు (ఎపిథీయంవ్ుకు) మాత్రవే పరిమితమవుతుందన్నమాట. ఆ దశలో ఎలాంటి చికిత్సా తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే అక్కడి మృదువైన లోపలి పొరల్లోనూ (మ్యూకస్ మెంబ్రేన్‌లలో) పగుళ్లు ఏర్పడి చీరుకుపోయే ప్రమాదం ఉంది. ఫిషర్ ఏర్పడిన వ్యవధిని బట్టి దీన్ని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. మొదటిది అప్పటికప్పుడు కనిపించే అక్యూట్ ఫిషర్. రెండోవది దీర్ఘకాలం పాటు కొనసాగుతూ బాధించే క్రానిక్ ఫిషర్.

### నివారణ ఎలా ?

ఫిషర్ నొప్పితో బాటు సామాజికంగా చాలా ఇబ్బందిని కలిగించే సమస్య. అందుకే వచ్చాక దీనికి చికిత్స చేయించుకోవడం కంటే అసలు రాకుండానే నివారించుకోవడం మేలు, పైగా ఫిషర్‌ను నివారించుకోవడం చాలా సులువు మనం తీసుకునే ఆహారంలో పీచు ఎక్కువగా ఉండే ఆకుపచ్చటి ఆకుకూరలు, తాజా పండ్లు వంటివి ఎక్కువగా తీసుకోవడం, రోజుల్లో ఎక్కువసార్లు మంచి నీళ్లు తాగాలి, మలం గట్టగా మారడానికి దోహదపడే ఆహార పదార్ధాలైన మసాలాలు, మాంసాహారం, పచ్చళ్ల మోతాదును గణనీయంగా తగ్గించుకోవడం వంటి జాగ్రత్తతో ఫిషర్ సమర్ధంగా నివారించుకో వచ్చు. మాటిమాటికి నీళ్ల విరేచనాలు అవుతున్నవారు ఇలా తరచూ ఎందుకు జరుగుతోందన్న విషయాన్ని డాక్టరును సంప్రదించి తెలుసుకుని తగిన చికిత్స తీసుకోవాలి. మలవిసర్జన తర్వాత ఆ ప్రాంతాన్ని చక్కగా శుభ్రం చేసుకోవడం, పొడిగా ఉంచుకోవడం వంటివి వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైజీన్) విధానాలను పాటించాలి. మలవిసర్జన తర్వాత టాయిలెట్ పేపర్‌తో శుభ్రపరచుకునే వారు చాలా మృదువైన వాటిని ఉపయోగించడం మేలు. ఒక వేళ అప్పటికి చిన్నపాటి ఫిషర్ ఉన్నవారు మలవిర్జన సాఫీగా జరిగేలా అక్కడ ఒరిపిడిని తగ్గించే ల్యూబ్రికేటింగ్ ఆయింట్‌మెంట్స్ వాడాలి.

### లక్షణాలు :

మల విసర్జన సమయంలో తీవ్రమైన నొప్పి వస్తుంది. ఇలా వచ్చిన తర్వాత కొద్ది గంటల సేపు బాధిస్తుంటుంది. మల విసర్జనకు వెళ్లిన ప్రతిసారీ నొప్పి తిరగబెడుతుంటుంది. దీంతో మలవిసర్జనకు వెళ్లలంటేనే రోగి తీవ్రమైన ఆందోళనకు గురవుతుంటాడు. మలవిసర్జనకు వెళ్లడానికి విముఖత చూపుతుంటాడు. ఫలితంగా మలబద్ధకం ఏర్పడి, మలవిసర్జన క్రమం (సైకిల్) దెబ్బతినవచ్చు. పైగా మలవిసర్జనకు వెళ్లడానికి విముఖత చూపుతూ మాటిమాటికీ ఆపుకోవడం వల్ల మలం మరింత గట్టిగా మారి మలవిసర్జన మరింత బాధాకరంగా పరిణమిస్తుంది. చాలా మంది రోగుల్లో మల విసర్జన జరిగినప్పుడు రక్తస్రావం కావడం లేదా ప్రక్షాళన సమయంలో రక్తం చేతికి లేదా టాయిలెట్ పేపర్‌కు అంటడం జరుగుతుంది. అయితే ఫిషర్ మలద్వార ప్రాంతంలో దురదగా (ప్రూరిటస్ యానీ) అనిపించవచ్చు. ఇక మరి కొందరిలో మల ద్వారం వద్ద దుర్వాసనతో కూడిన స్రావాలు కనిపించవచ్చు. కొంతమందిలో మూత్రవిసర్జన కూడా నొప్పిగా ఉంటుంది. ఒక్కోసారి అసలు మూత్రవిసర్జన జరగడమూ కష్టం కావచ్చు.

### చికిత్స :

అక్యూట్ ఫిషర్‌ను కనుగొన్నప్పుడు చేసే చికిత్సలో నేరుగా ఫిషర్‌కు చికిత్స చేయడం కాకుండా దాదాపు 80 శాతం పైగా సందర్భాల్లో ఫిషర్ ఏర్పడడానికి కారణమైన అంశాలను నివారించడానికి చికిత్స చేస్తుండటం సాధరణం. ఇందులో భాగంగా మలబద్ధకాన్ని నివారించే మందులు ఇవ్వడం, మలాన్ని మృధువుగా మార్చే ఔషదాలు వాడటం, మల విసర్జన సమయంలో కలిగే నొప్పిని నివారంచే మందులు ఇవ్వడం వంటివి చేస్తారు. మలవిసర్జన సాఫీగా జరిగేలా పేగు కదలికలు (బవెల్ మూవ్‌మెంట్స్) క్రమబద్ధంగా జరిగేలా చూస్తారు.

ఇక మొదటి దశ (ఫస్ట్ ట్రీట్‌మెంట్) గా మలం మృదువుగా మారేలా స్టూల్‌సాఫ్టెనర్స్ ఇస్తారు. మలవిసర్జన తర్వాత తగినంత గోరువెచ్చని నీటితో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసుకోవాలని సూచించి. అక్కడ నొప్పిని తగ్గించడం, స్ఫింక్టర్ గట్టిగా బిగుసుకుపోవడాన్ని (స్ఫింక్టర్ స్పాజమ్) నిరోధించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటారు. ఇలా ఫిషర్‌కు మొదటి దశ చికిత్స (ఫస్ట్ లైన్)ను నిర్లక్ష్యం చేస్తే సాధారణంగా 39% నుంచి 70% కేసుల్లో అది మళ్లీ తిరగబెడుతుంటుంది కేవలం పీచు పదార్ధాలు పుష్కలంగా ఉన్న ఆహారాలు తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధి తిరగబెట్టడాన్ని 15% నుంచి 20%కి తగ్గించవచ్చు. ఇక రెండోవదశ చికిత్సగా (సెకండ్ లైన్ ఆఫ్ ట్రీట్‌మెంట్) మలద్వారం లోపలికి 0.4% నైట్రోగ్లిజరిన్ వంటి మందులతో ఉంటుంది. నిఫైడిపైన్ అయింట్‌మెంట్, డిల్టియాజెమ్ ఆయింట్‌మెంట్ వంటి పూతమందులు కూడా బాగా పనిచేస్తాయి. అక్యూట్ ఫిషర్‌కు మందులను 3 నుంచి 4 ఆరాల పాటు వాడినా గుణం కనిపించని సందర్భాల్లోనూ లేదా యానల్ ఫిషర్ దీర్ఘకాలిక ఫిషర్ (క్రానిక్) గా రూపొందిన సమయాల్లోనూ శస్త్రచికిత్సను నిర్వహించాల్సి రావచ్చు.

# అరుదైన సమస్య - అబ్బురపరచే వైద్య చికిత్స... ఆనందంగా మారిన మీరమ్మ

శస్త్ర విజయం



**డా॥ రమేష్ బాబు**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగం
**నారాయణ హాస్పిటల్**

నెల్లూరు కు చెందిన చిన్నమీరమ్మ(50) అనే మహిళ తన కుడి కంటి నుండి నీరు కారుతుందనే సమస్యతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చూపించుకుని, శస్త్రచికిత్స కూడా చేయించుకున్నప్పటికి తన సమస్య తీరక పోవడంతో నారాయణ హాస్పిటల్ లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగం నిపుణులు డా॥ రమేష్ బాబు గారిని సంప్రదించింది.

డాక్టరు గారు చిన్నమీరమ్మను నిశితంగా పరిశీలించి, ఆమెకు అవసరమైన Nasal Endoscopy, CT-PNS పరీక్షలు నిర్వహించి, "Combined External and Endoscopic Dacryocysto Rhinostomy" అనే శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, కంటి నుండి ముక్కులోకి నీరు సులభంగా వచ్చే విధంగా ద్వారాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఆరు వారాలు పాటు Endo DCR Stent ఉంచి సమస్య మళ్లీ పునరావృత్తం కాకుండా శాశ్వత పరిష్కారం చూపారు.



ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు గారు మాట్లాడుతూ ఎటువంటి జబ్బుకైనా చికిత్స చేసేందుకు ఖచ్చితమైన వ్యాధినిర్ధారణ చాలా ముఖ్యం, అందుకు అత్యాధునిక పరికారాలు ఎంతగానో ఉపయోగపడుతాయి. అటువంటి సదుపాయాలను, వసతులను నారాయణ హాస్పిటల్ యాజమాన్యం మాకు కల్పించడం వల్లనే క్లిష్టమైన శస్త్రచికిత్సలను సైతం విజయవంతం చేయగల్గుతున్నామని, ఇందుకు సహకరిస్తున్న యాజమాన్యానికి, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్.సతీష్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆపరేషన్ అనంతరం కోలుకున్న చిన్నమీరమ్మ మాట్లాడుతూ ఈ సమస్య చాలా కాలంగా తనని తీవ్రఇబ్బందికి గురిచేసేదని, అనేక చోట్లకు తిరిగి చూపించుకున్నప్పటికి పరిష్కారం తగిన దొరకలేదని, తమ బంధువుల సలహా మేరకు నారాయణ హాస్పిటల్ కు రావడం జరిగిందని, ఇక్కడి వసతులు, సదుపాయాలు చాలబాగున్నాయని తెలిపారు. అలాగే తన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన డా॥ రమేష్ బాబు గారికి, నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ ఎస్. సతీష్ గారు మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలకు తోడు నిపుణులైన వైద్య బృందం నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నందున శస్త్రచికిత్సలను విజయవంతంగా చేయగల్గుతున్నామని తెలిపారు. అలాగే నారాయణ హాస్పిటల్ చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ రమేష్ బాబు మరియు వారి బృందాన్ని ఆయన అభినందించారు.

2వ పేజీ తరువాయి

# గ్రహణశూల... గ్రహణమొర్రి...

చేయవలసిన సమయం నిర్ణయించవలసి ఉంటుంది. శస్త్రచికిత్స సరిపడే విధంగా శరీరం తట్టుకునేందుకు 2 నుండి 10 నెలల వరకు పట్టచ్చు. బిడ్డ బరువు 10 నుండి 12 కేజీలు, హిమోగ్లోబిన్ 10 శాతము వచ్చిన తర్వాత శస్త్రచికిత్సకు అనుకూల పరిస్థితులు వస్తాయి. కావున బిడ్డ బరువు పెరుగుదలకు తల్లి పాలు మరియు సరైన పోషకాహారం ఎంతో అవసరం. కానీ గ్రహణ శూల లేదా మొర్రి గురైన పిల్లలలో అంగిలిలో చీలిక ఉన్నందున బిడ్డ తల్లి రొమ్మును లేక పాల సీసాను నోటితో అనుకూలమైన విధంగా పట్టుకొనుటకు మరియు పాలు వచ్చే విధంగా ఒత్తిడి కలిగించడానికి (sucking threshold) మింగుట లేదా గుటక వేయడానికి (swallowing and deglutation) అవకాశం ఉండదు. అందువలన పిల్లలు పాలు త్రాగడానికి ఎంతో ఇబ్బందికి గురవుతారు. వారి శారీరక ఎదుగుదల చాలా మందగిస్తుంది. అంతేకాక అతికష్టం మీద తీసుకున్న ఆహారం నోటి ద్వారా లేదా ముక్కు ద్వారా బయటకు వచ్చే ప్రమాదం ఉంటుంది. మరియు బిడ్డ తీసుకునే ద్రవ పదార్థాలు నేరుగా ఊపిరితిత్తులోకి జొరబడి ఊపిరితిత్తులు ఆడకపోవడం లేదా ఊపిరితిత్తులలో ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాలక్రమంలో వినికిడి సమస్య, మాటలలో స్పష్టత లోపించడం, దవడ ఎదుగుదల సమస్యలు, అందవికారంగా కనిపించడం వంటివి జరుగుతాయి.



ఉగ్గుగిన్నె, చుక్కలమందు పిల్లర్ లేదా స్పూన్ ద్వారా ఆహారం పట్టిస్తే బిడ్డకు తగుమోతాదులో పోషకాలు అందకపోవచ్చు మరియు అది బిడ్డకు మరియు తల్లికి చాలా బాధకరమైన, కష్టమైన పరిస్థితి, బిడ్డ మింగిన పాలు అంగిలిలో చీలిక వల్ల కొంత భాగం అక్కడ నిలిచిపోయి తద్వారా ఓరల్ ఇన్‌ఫెక్షన్, నాసల్ ఇన్‌ఫెక్షన్స్, రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్స్ మరియు ఫంగల్ వచ్చే అవకాశం ఉంటుంది. పై తెలియజేసిన సమస్యల వల్ల అత్యంత ముఖ్యమైన బిడ్డ శారీరక (కండరాలు, ఎముకలు మరియు గ్రోత్ ఇంప్రూవ్‌మెంట్) మానసిక (బ్రెయిన్ డెవలప్‌మెంట్ ) పెరుగుదల మరియు ఆరోగ్యము చాలా మందగిస్తుంది. తద్వారా ఆపరేషన్ చేయుటకు సరియైన అనుకూల పరిస్థితులు ఉండకపోవచ్చు. అప్పుడే పుట్టిన శిశువుపై వివరించిన సమస్యలు అధిగమించి ఎటువంటి కష్టం లేకుండా మామూలుగా ఆహారం తీసుకొని ఆపరేషన్ చేయడానికి ముందు తగిన బరువు సమకూర్చుకోవడానికి, రక్తం మరియు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటానికి ఒక ప్రత్యేకమైన



చికిత్స (non-surgical) అందుబాటులో ఉంది.

ఈ సమస్యలకు సంబంధించి పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ చికిత్స 2001 నుండి నారాయణ దంత వైద్య కళాశాల లోని ప్రత్యేక కట్టుడు పళ్ల స్పెషలిస్ట్ విభాగము (ప్రోస్థోడొంటిస్ట్) నందు అనుభవజ్ఞులైన సీనియర్ డాక్టర్స్ ద్వారా ఒక వినూత్న పద్ధతిలో పాలను లేదా ఆహారంను బిడ్డ కడుపులోనికి నేరుగా చేరేందుకు ఉపయోగపడేలా ఒక ప్రత్యేకమైన ఫీడింగ్ ప్లేట్ (feeding obturator/feeding plate) తయారు చేసే చికిత్స విధానం అమలులో ఉంది. ఈ ప్రత్యేక సేవలను నెల్లూరు, ఒంగోలు, కడప మరియు చిత్తూరు జిల్లాల ప్రజలు గత 18 సం॥లుగా వినియోగించుకుంటున్నారు.

**ఎప్పుడు చేయాలి :** బిడ్డ పుట్టిన వెంటనే ఫీడింగ్ ప్లేట్ తయారు చేయటం సరిఅయిన సమయం. రోజులు గడిచేకొద్దీ ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి తద్వారా ప్లేట్ చేయడానికి బిడ్డ మరియు ఆరోగ్యం సహకరించకపోవచ్చు. ఈ ఫీడింగ్ ప్లేట్ ఉపయోగించడం మొదలుపెట్టిన కొద్ది నిమిషాల్లోనే బిడ్డ సమస్య లేకుండా ఆహారం తీసుకోవడం ప్రారంభిస్తారు. ఫీడింగ్ ప్లేట్ తయారు చేయుటకు జనరల్ అనస్థీషియా అవసరం లేకుండా ఒక ప్రత్యేకమైన పద్ధతి ద్వారా అంగిలి భాగమును అచ్చు (impression) తీసి తద్వారా రెసిన్ మెటీరియల్ ఉపయోగించి ప్లేట్ తయారుచేస్తారు. ఈ ఫీడింగ్ ప్లేట్ బిడ్డ ఆహారం తీసుకునేటప్పుడు మాత్రమే వాడవలసి ఉంటుంది. ప్లేట్ ఉపయోగించే విధానం, జాగ్రత్తలు, ఆహారం బిడ్డకు ఇచ్చే విధానం తల్లికి మరియు కుటుంబ సభ్యులకు నేర్పించడం జరుగుతుంది. అలాగే తగు సూచనలు కూడా ఇవ్వడం జరుగుతుంది. తద్వారా ఆహారము నేరుగా కడుపులోనికి చేరి బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుంది. కావున గ్రహణ మొర్రి, శూల గమనించిన చిన్నారులను పుట్టిన వెంటనే కట్టుడుపళ్ల విభాగానికి తీసుకొచ్చి సరిఅయిన చికిత్స పొందవచ్చు, సరైన సూచనలు లేదా సలహాల కొరకు 9246434369, 9985197606 నంబర్లను సంప్రదించవచ్చు.

## వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : **రేగళ్ల సుధ** |
| స్వస్థలం | : విజయవాడ |
| ఎంబీబీఎస్ | : గుంటూరు మెడికల్ కాలేజ్, గుంటూరు (1998–2003) |
| ఎం.ఎస్. | : గుంటూరు మెడికల్ కాలేజ్, గుంటూరు (2006–2009) |
| అనుభవం | : రెసిడెంట్, అసిస్టెంటట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్‌గా మొత్తం 10 సం॥లు. బౌరింగ్ హాస్పిటల్, బెంగుళూరు లో 1 సంవత్సరం అనుభవం. |
| ప్రస్తుతం | : నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లోని కంటి వ్యాధుల చికిత్సా విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్. |
| ఆసక్తి | : మెడికల్ రెటీనా |
| ప్రచురణ | : 1 అంతర్జాతీయ, 9 జాతీయ స్థాయి పత్రికల ప్రచురణ |
| ప్రసంగం | : రాష్ట్రీయ సదస్సులలో |
| సభ్యత్వం | : I.M.A, A.P.O.S జీవితకాల సభ్యులు |

## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిపిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



డా॥ ఉప్పలపాటి రఘురామ్
అసిస్టెంట్ ప్రొఫెసర్
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం



డా॥ మహ్మద్ మర్దన్ అలీ నవాజ్
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



డా॥ ఎ.జ్ఞాన సంబంధ
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం

## ప్రశ్న - సమాధానం

# డయాబెటిస్



డా॥ కుమార్ అమృత్
అసిస్టెంట్ ప్రొఫెసర్
కంటి వ్యాధుల చికిత్సా విభాగం

ప్ర : డయాబెటిక్ రెటినోపతి అంటే ఏమిటి ?

జ : రక్తంలో సుగర్ లెవల్స్ ఎక్కువ అవటం ద్వారా రెటినాల్ బ్లడ్ వెసల్స్ లో నుంచి రక్తం కారడం జరగడం.

ప్ర : డయాబెటిక్ రెటినోపతి ఎవరిలో ఎక్కువగా వస్తుంది?

జ : సుగర్ వ్యాధి సరిగ్గా కంట్రోల్ లేని వారికి, ఎక్కువగా ఫ్లక్చువేషన్ ఉన్నవారికి దీర్ఘకాలంగా చక్కెర వ్యాధిత బాధపడుతున్నవారికి, టైప్ 2 సుగర్ వ్యాధి ఉన్నవారు రెటినా పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలి తరువాత ప్రతి సంవత్సరం రెటినా పరీక్ష చేయించుకోవాలి. టైప్ 1 సుగర్ వ్యాధి ఉన్నవారు వ్యాధి నిర్ధారించిన 5 సంవత్సరాల తరువాత నుంచి ప్రతి సంవత్సరం రెటినా పరీక్ష చేయించుకోవాలి.

ప్ర : డయాబెటిక్ రెటినోపతి రాకుండా ఎలా చూసుకోవాలి ?

జ : రక్తంలో సుగర్ లెవల్ కంట్రోల్‌లో ఉన్నవారికి కూడా డయాబెటిక్ రెటినోపతి వచ్చే అవకాశాలు తక్కువ. ప్రతి సంవత్సరం రెటినాల్ పరీక్ష చేయించుకోవడం ద్వారా మనం పూర్తిగా చూపు పోకుండా కాపాడుకోవచ్చు.

ప్ర : డయాబెటిక్ రెటినోపతి వస్తే ఎలా గుర్తించాలి ?

జ : మొదట్లో పేషంట్‌కి ఏవిధమైన మార్పు తెలియదు, కేవలం కొంచెం చూపు తగ్గుతుంది చివరి దశలో చూపు పూర్తిగా పోతుంది. అందువలన క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుంటే పై సమస్యను నివారించవచ్చు.

ప్ర : డయాబెటిక్ రెటినోపతికి ఎలాంటి వైద్యం ఉంది.

జ : రాకుండా ఉండేందుకు ఎటువంటి వైద్యం లేదు. క్రమం తప్పకుండా రెటినాల్ ను పరీక్ష చేసుకుంటూ మార్పులు వస్తుంటే గుర్తించి ఇంకా ఎక్కువ కాకుండా ఉండేందుకు చికిత్స తీసుకోవాలి. ఎక్కువగా రెటినాల్ బ్లడ్ వెసల్స్ లో మార్పులు వచ్చి ఉంటే Laser Photocoagulation చేసి డయాబెటిక్ రెటినాలోని తీవ్రతను తగ్గించవచ్చు. ఒక వేళ కంటి లోపలి భాగం లో రక్తం చేరి ఉంటే Vitrectomy అనే సర్జరీ చేసి తిరిగి చూపు పొందవచ్చు.








# చెవి, ముక్కు, గొంతు



డా॥ వి.కృష్ణచైతన్య
ప్రొఫెసర్
చెవి, ముక్కు, గొంతు వ్యాధుల విభాగం
నారాయణ హాస్పిటల్

ప్ర : చెవిలో నొప్పివస్తే చుక్కలమందు వెయ్యవచ్చా ?

జ : ప్రతి చెవినొప్పికి చెవిలో చుక్కల మందు వేయకూడదు, డాక్టర్ సలహాతోనే చెవిలో మందు వేయాలి.

ప్ర : చెవిలో ఇయర్ బడ్స్ వాడొచ్చా ?

జ : చెవిలో ఇయర్ కెనాల్ లో ఖచ్చితంగా ఇయర్ బడ్స్ వాడకూడదు.

ప్ర : చిన్నపిల్లలు చెవిలో నొప్పి అని ఏడుస్తూ, పురుగు తిరుగుతున్నట్టు అనిపిస్తే ఏం చేయాలి?

జ : చెవిలోకి పురుగు దూరలేదని నిర్ధారణ చేసుకోవాలి అవసరమైతే ఒకసారి మాత్రం చెవిలో ఏదైనా శరీర ఉష్ణోగ్రత కు దగ్గరున్న నూనె వేయాలి తరువాత ముక్కులో చుక్కల మందు వేసి చెవి డాక్టర్ సలహా తీసుకోవాలి.

ప్ర : ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటే సత్వర నివారణ చేసే స్ప్రే కానీ చుక్కల మందు లాంటివి వాడవచ్చా ?

జ : ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటే డాక్టర్ సలహాతో మందులు, శస్త్ర చికిత్సలు చేయించుకోవాలి అలా కాక తాత్కాలికంగా ఉపశమనం ఇచ్చే మార్కెట్లో లభించే నాజల్ డ్రాప్స్, స్ప్రేలు ఎక్కువగా వాడితే Rhinitis Medicamentosa అని ఇంకా జబ్బు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది.

ప్ర : నోటి క్యాన్సర్ ఎలా వస్తుంది ?

జ : దురలవాట్ల వలన ముఖ్యంగా సిగరెట్టు, ఆల్కాహాల్ మరియు గుట్కా, ఖైనీ నమలడం వలన నోటిలో తెల్లపూతలా లేదా ఎర్ర పూతలా ఏర్పడి తదనంతర రోజులలో గొంతు క్యాన్సర్‌కు దారి తీసే ఆవకాశం ఉంది.

ప్ర : చిరు నాలుకకు నాటు వైద్యం మంచిదేనా ?

జ : చిరు నాలుక అనేది ఇన్‌ఫెక్షన్. దానికి మనం ఏవిధమైన నాటు వైద్య విధానాలు అవలంభించక డాక్టరు సలహాతో మందులు వాడి తగ్గించుకోవడం మంచిది.

ప్ర : అలర్జీ, తుమ్ములు అరికట్టేందుకు వీలవుతుందా ?

జ : అలర్జీకి వైద్యం క్రింద మొదటగా అలర్జీకి కారణాన్ని కనుగొని దానికి దూరంగా ఉ ండుట అలానే రక్తంలో పెరిగిన కణాల శాతంను రక్త పరీక్షల ద్వారా నిర్ధారణ చేసుకొనుట వలన దానికి అవసరమైన మందులు వాడడం ద్వారా, ముక్కులో పెరిగిన కండలను అవసరమైన మందులు, ఆపరేషన్ ద్వారా తొలగించడం వలన అలర్జీని చాలా వరకు అరికట్టవచ్చు, లైఫ్ స్టైల్ మార్పు అలానే Skin Prick Test, Immuno Desensitisation వంటి వైద్య విధానాల వలన అలర్జీ శాతాన్ని చాలా వరకు తగ్గించే అవకాశం ఉంది.

ప్ర : కడుపులో మంటకు, పొడి దగ్గుకు, గొంతు మార్పుకు సంబంధం ఉంటుందా ?

జ : GERD అను సమస్య వలన ముఖ్యంగా రాత్రులలో పొడి దగ్గు తో మెలకువ వచ్చినపుడు యాసిడ్ స్వరపేటిక మీద పడుట వలన స్వరపేటిక వాపు వచ్చి గొంతు మారే అవకాశం ఉంది.

ప్ర : నత్తికి, మాట తడబాటుకు వైద్యం ఉందా ?

జ : పిల్లల్లో టంగ్ టై వలన అలానే స్వరపేటిక సమస్యల వలన మాట తడబాటు వచ్చు అవకాశం కలదు దానికి స్పీచ్‌థెరపి విధానం లో ట్రైనింగ్ ఇవ్వడం వలన సరిచేయవచ్చు.

# పిల్లవానిలో ఆసక్తి తగ్గిందా..?



**పిల్లలు డల్‌గా ఉంటూ, తమ చుట్టు పక్కల జరిగే విషయాల మీద ఆసక్తి ప్రదర్శించకుండా ఉంటే.... అది తప్పకుండా పట్టించుకోవలసిన విషయమే. ఇలా పిల్లలు అనాసక్తికరంగా ప్రవర్తించడాన్ని ఎటెన్షన్ డిఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఎ.డి.హెచ్.డి) అంటారు.**

ఎ.డి.హెచ్.డి అంటే..... పిల్లల్లో మొదట్లో చాలా చురుగ్గా అంటే యాక్టివ్ గా ఉంటారు. కాలక్రమేణా చప్పబడిపోతారు. ఇలా ఒక్కసారిగా వారి ప్రవర్తనలో విపరీతమైన మార్పు సంభవిస్తుందన్నమాట, మెదడు ఎదుగుదల సక్రమంగా లేనప్పుడే ఈ పరిస్థితి సంభవిస్తుందని శాస్త్రవేత్తలు స్పష్టీకరిస్తున్నారు. మెదడు మొదటి ఐదేళ్లలో అత్యధిక ఎదుగుదల రికార్డు చేస్తుంది. శరీరంలోని హార్మోన్లు, తినే ఆహారంలోని విటమిన్లు ఈ విషయం పై తీవ్ర ప్రభావం చూపుతాయి. జన్యు సంబంధం అంటే తల్లిదండ్రులలో ఎవరికైనా మెదడు సరిగా లేకపోతే పిల్లకు ఈ పరిస్థితి రావచ్చు. మేనరికపు వివాహాలలో జన్మించిన పిల్లలు సాధారణంగా ఇవి తక్కువగా ఉండటానికి కారణం ఈ రకమైన జన్యుసంబంధమైన లోపలే.

వనికట్టడమెలా.... క్లాస్‌రూమ్‌లో తోటి పిల్లలతో వీరి ప్రవర్తన ఎలా ఉందో తెలుసుకుంటుండాలి, పిల్లల స్నేహితులు ఎవరు... వాళ్లు మన పిల్లలతో ఎలా ఉంటున్నారు. ఈ విషయాలు తెలిస్తే పిల్లాడి ప్రవర్తన అంచనా వేయవచ్చు.

జాగ్రత్తలు... ఆరోగ్యకరమైన ప్రశాంత వాతావరణాన్ని పిల్లల చుట్టూ ఏర్పరచాలి, క్రియేటివిటీకి స్థానం ఉండేటట్టు చూడాలి, సంగీతం నేర్పడం, పెయింటింగ్ వేయడం, మ్యూజిక్ కు అనుగుణంగా చిందులు వేయడం నేర్పితే వారిలో ఆహ్లాదకర భావాలు మొదలవుతాయి. కొంత వారి మానసిక పరిస్థితిని అదుపు చేయడానికి, ఎదుగుదలకు తోడ్పడుతుంది.



డా॥ ప్రతిమ
అసోసియేట్ ప్రొఫెసర్
చిన్నపిల్లల వ్యాధుల చికిత్సా విభాగం



స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్!
అన్ని రకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!
ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...

నారాయణ ఎమర్జెన్సీ కేర్ 24/7

72888 89696

# నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

* అన్ని స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
* అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ
* ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
* అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్
* 24 గంటలు ఫార్మసీ సేవలు
* ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

## Day Clinics (9 am to 9 pm)



**డా॥ బాసం వేణుగోపాల్**
M.B.B.S., M.D., D.M (Neuro)
కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్



**డా॥ మహేష్**
MBBS , MD (General Medicine)
జనరల్ ఫిజీషియన్ & షుగర్ వ్యాధి నిపుణులు



**డా॥ షేక్ షంషీర్**
MBBS, MS (ENT Surgeon)
చెవి, ముక్కు & గొంతు వ్యాధి నిపుణులు



**డా॥ సి. ప్రేమ్ దీప్**
MBBS,MD (Chest)
ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు & స్లీప్ స్పెషలిస్ట్



**డా॥ లక్ష్మయ్య**
BDS, MDS
ప్రోస్టోడాంటిస్ట్ & ఇంప్లాంటాలజిస్ట్



నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్



24/7 ఎమర్జెన్సీ కేర్

**నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్**
16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.
ఫోన్ : 0861-2358999, 2358912, 7288889689

---

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

# నారాయణ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాళెం, నెల్లూరు

పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

## హాస్పిటల్‌లోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

* గుండె సంబంధిత వ్యాధులు
* గుండె శస్త్రచికిత్సలు
* మెదడు నరాల చికిత్సలు
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
* కిడ్నీ వ్యాధులు
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
* ఎండో క్రైనాలజి
* ఉదరకోశ వ్యాధులు
* ఉదరకోశ శస్త్రచికిత్సలు
* ప్లాస్టిక్ సర్జరి
* నియోనెటాలజి

### స్పెషాలిటీ విభాగాలు

* సాధారణ వ్యాధులు
* శస్త్ర చికిత్సలు
* కీళ్ళు, ఎముకల చికిత్స
* అత్యవసర చికిత్స
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
* చిన్నపిల్లల వ్యాధులు
* కంటి వ్యాధులు
* శ్వాసకోశవ్యాధులు
* చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
* చర్మవ్యాధులు
* మానసిక వ్యాధులు
* దంత వ్యాధులు
* రేడియాలజి
* అనస్థీషియా

### సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ బిజు రవీంద్రన్ (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ మోహాన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి. హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)